

మన భానుపుర

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

ఆదివారం 25 అక్టోబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2



కూరగాయల సాగుతో అధిక లాభాలు పొందాలి

భానుపురి/సూర్యాపేట ప్రతినిధి



ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న రైతులు ఆరుతడి పంటలైన కూరగాయలు సాగు చేసి అధిక లాభాలు పొందాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందించే రాయితీలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. నూతనకల్ మండలం లింగంపల్లి గ్రామంలో రెండు ఎకరాల్లో వంగ, మునగ తోటలు సాగు చేస్తున్న బోయపల్లి సరోజ వ్యవసాయ క్షేత్రాన్ని కలెక్టర్ సందర్శిం చారు. వంగ, మునగ సాగులో లాభనష్టాలను రైతును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన బిందు సేద్యం పరిక రాలు ఎలా పనిచేస్తున్నాయి, ఎరువులను ఏ విధంగా అందిస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూరగాయల సాగు చేపడుతున్న రైతును అభినందించారు. అనంతరం అలుగు నూరు శివారులో సాదు రామకృష్ణారెడ్డి 14 ఎకరాల్లో సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను సందర్శించి సాగు విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ సన్యా సయ్య, జిల్లా ఉద్యాన శాఖ అధికారి తీగల నాగయ్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారి వి. ప్రమిత, మండల వ్యవసాయ అధికారి దివ్య, విస్తరణ అధికారులు ముత్యం రాజు, సుధాకర్‌రెడ్డి, రాము, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ భద్రాచలం, భవిష్య, తహసీల్దార్ హామీన్ సింగ్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

భానుపురి/సూర్యాపేట టౌన్



ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర మహాసభ ఈసీ మెంబర్, సుధా బ్యాంకు వైస్ చైర్మన్ , లయన్స్ ఐ హాస్పిటల్ వైస్ చైర్మన్ , మరియు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సూర్యాపేట టౌన్ ఉపాధ్యక్షులు సామాజిక సేవా తత్పరులు కక్కిరేణి చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా సూర్యాపేట కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ కింద టీం ఎంఎన్ ఎల్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్ర మాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు మొరిశెట్టి లక్ష్మాది ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేటలో అందరితో సన్నిహి తంగా ఉండే నాయకులు, తమకు అత్యంత ఆప్తులైన కక్కిరేణి చంద్ర శేఖర్ జన్మదినం జరుపుకోవడం చాలా సంతో షంగా ఉంద ని, వారి జన్మదినం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోటీంఎమ్ ఎన్ ఎల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్య క్రమం నిర్వహించి పేదలకు అన్నదానం చేయడం హర్షణీ యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, గుణగంటి సతీష్ , జూలకంటి నాగరాజు, యామ సంతోష్ , శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

భానుపురి/ఆత్మకూర్(ఎస్)



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు పక్కాగా అందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఆత్మకూర్(ఎస్) మండలం మిడ్తనపల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్, ప్రైమరీ హై స్కూల్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్లిన కలెక్టర్, విద్యార్థులతో నేరుగా సంభాషించారు. పాఠ్యాంశాలపై వారిని పలు ప్రశ్నలు అడిగి, వారి సందేహాలను ఎంతో ఓపిగ్గా నివృత్తి చేశారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరో హించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.అనంతరం పాఠశాలలోని వంట గదిను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత, పారిశుద్ధ్య ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం పరిశుభ్రమైన, పౌష్టికాహారాన్ని మా త్రమే వడ్డించాలని, వంటకాల తయారీలో ఎలాంటి అలసత్వం వహించవద్దని నిర్వాహకులకు స్పష్టం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజ రు రిజిస్టర్లను, రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యా యులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలో ఏవైనా మౌలిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి విశాల్, తహసిల్దార్ హమీన్ సింగ్, ఎంఈఓ ధారాసింగ్ ఉపా ధ్యాయులు స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సుమన్ యువసేన ఆధ్వర్యంలో గోపారపు రాజు పుట్టిన రోజు వేడుకలు

భానుపురి/ సూర్యాపేట



సమాజ సేవకులు గోపారపు రాజు పుట్టిన రోజు వేడుకలు శనివారం రాత్రి సుమన్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మాజీ సూర్యాపేట పట్టణ ఆర్య వైశ్య మహా సభ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్,రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్య వర్గ సభ్యులు బండారు రాజా ముఖ్య అతిథులుగా పాల్గొని కేకు కట్ చేయించి మాట్లాడారు.అందరితో ఆప్యాయం గా ఉంటూ వైశ్యుల అభివృద్ధి కి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్య వైశ్య మహా సభ అధ్యక్షులు బేలిదే శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ కోశాధికారి ఉప్పల శ్రవణ్,నాయకులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, బోనగిరి విజయకుమార్, కలకోట లక్ష్మయ్య, శ్రీ వాసవి సేవాసమితి అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాద కిరణ్, బొల్లం సురేష్ గుడి పాటి రమేష్,శ్రీరంగం రాము,మిట్టపల్లి రమేష్,రాచకొండ శ్రీనివాస్, బచ్చు పురుషోత్తం, తప్సీ అనిల్ కుమార్,శిల శంకర్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు కావాలి



భానుపురి /సూర్యాపేట

అర్హులైన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాత మున్సిపల్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సహాయ కేంద్రాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించడంతో పాటు, నమోదు ప్రక్రియలో అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఇలాంటి కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రు లంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ఉమ్మడి ఖమ్మం--వరంగల్--నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మద్దతు తెలిపి, ఆయన విజయానికి కృషి చేయాలని పట్టభద్రులను కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్, కాంగ్రెస్ నాయకులు కోడి శివ, నిమ్మల లవన్, వల్లల శేఖర్, రామసాని శ్రీనివాస్ నాయుడు, జిడిమెట్ల రాంబాబు, లింగయ్య, శ్రీనివాస్ నాయుడు, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

అటవీ సరిహద్దు వివాదాలు పరిష్కరించి, భూముల రీ సర్వేను వేగవంతం చేయాలి

భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్



అటవీ సరిహద్దు వివాదాలను పరిష్కరించి, భూముల రీ సర్వే పనులను వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ ఆదేశించారు. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలని సూచిం చారు. శనివారం భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ నిర్వహిం చిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూముల రీ సర్వే పురోగతి, బృందాల ఏర్పాటు, అటవీ సరిహద్దు వివాదాలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు సూర్యాపేట సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ మాట్లాడుతూరీ సర్వే పనులు సక్రమంగా సాగేందుకు అవసరమైన బృందా లను ఏర్పాటు చేసి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అటవీ సరిహద్దు వివాదాలను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థా యిలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. రీ సర్వే చేపట్టే ముందు సంబంధిత రైతులకు సమాచారం అందించాలని తెలిపారు. ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న రైతులకు కూడా వారి భూముల్లో సర్వే నిర్వహించే తేదీలను ముందుగానే తెలియజేసి, వారు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రీ సర్వే సందర్భంగా క్షేత్రస్థాయి రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. సర్వే వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.రీ సర్వే పనులకు అవసరమైన అదనపు రోవర్ పరికరాలను ప్రభుత్వం తగిన సంఖ్యలో సమకూరుస్తుందని తెలిపారు. భూ భారతి తరహాలో రీ సర్వే కోసం ప్రత్యేకంగా కొత్త పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడిం చారు. సిబ్బంది, పరికరాలను సమర్థంగా వినియో గించుకొని పనులను వేగవంతం చేయాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, సర్వే, భూ రికార్డుల శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి, సంబ ంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

భానుపురి/ సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణంలోని 33వ వార్డు కౌన్సిలర్ నాగుల వాసు వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.5 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత శనివారం శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రేవంతన్న నాయకత్వంలో, జిల్లా మంత్రి ఉత్తమ్



కుమార్ రెడ్డి సహకారంతో పాటు, పటేల్ రమేష్ రెడ్డి సహకారంతో సూర్యాపేట పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పట్టణంలో మరింత అభివృద్ధి సాధించే దిశగా ముందుకు సాగుతున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పూరి సురేష్ శెట్టి కి భారత రత్న లెగసి అవార్డ్ 2026 అవార్డ్

భానుపురి/వనపర్తి



డాక్టర్ పూరి సురేష్ శెట్టి గత కొన్ని సంవత్సరాలశ్రీ వాసవి సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు గా సమాజం కొరకు చేసినటువంటి సేవా కార్యక్రమాలను గుర్తించిభారత ప్రభుత్వం చే గుర్తింపబడినటువంటి జీవ్రన్ ఫౌండేషన్ వీరి సేవలను గుర్తించి భారతరత్న లెగసి అవార్డ్ 2026 అవార్డ్ ను ఈనెల 12వ తేదీన ఢిల్లీలో జరిగినటువంటి కార్యక్రమంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి కి శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ లు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా గోపారపు రాజు పుట్టిన రోజు వేడుకలు

భానుపురి/సూర్యాపేట టౌన్

సమాజ సేవకులు,ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ సూర్యాపేట పట్టణ ఆర్య వైశ్య కుటుంబాలకు బాసట గా నిలుస్తున్న ఆధ్యాత్మిక,సామాజిక సేవకులు, శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఆర్య వైశ్య మహా సభ అసోసియేట్ సభ్యులు గోపారపు రాజు పుట్టిన రోజు వేడుకలు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ శ్రీ వాసవి సేవాసమితి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పెద్ద ఎత్తున శ్రీ వాసవి సేవాసమితి కమిటీ తో మిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ శ్రీ వాసవి సేవాసమితి ద్వారా జరిగే సామాజిక కార్య కార్యక్రమాల కు సూచనలు సలహాలిస్తూ శ్రీ వాసవి సేవాసమితి సంస్థ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ సహాయ కార్యదర్శిలు బచ్చు శ్రీనివాస్, తప్సీఅనిల్ కుమార్ సభ్యులు తాళ్లపల్లి రామయ్య, శ్రీరంగం రాము,బొల్లం సురేష్, గుడి పాటి రమేష్, గుండా వెంకన్న,మహంకాళి సోమయ్య, వందనపు వెంకటేశ్వర్లు,తెరటపల్లి సతీష్ ,రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ



నాయకులు తప్సీ గాంధీ, దేవరశెట్టి సత్యనారాయణ, ఉప్పలంచు కృష్ణ, చిత్తలూరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రాహత్ పథకం సద్వినియోగం చేసుకోవాలి





భానుపురి/యాదాద్రి భువనగిరి:

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ప్రమా దం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో వైద్య చికిత్స అందించి ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రాహత్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా సమర్థ వంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రమాద బాధితులకు చికిత్స ఖర్చుతో సంబంధం లేకుండా సమీపంలోని ఆసుపత్రుల్లో తక్షణ వైద్య సేవలు అందించాలని సూచించారు.రోడ్డు ప్రమాద బాధితుల చికిత్స పథకం-2025 కింద పీఎం రాహత్ పథకం అమలుపై రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి ఈ సమావేశానికి హాజరయ్యారు.పీఎం రాహత్ పథకం అమలు విధానం, ఆసుపత్రుల్లో బాధితులకు వైద్య సేవలు అందించే ప్రక్రియ, ప్రమాద వివరాల నమోదు, క్లెయిమ్‌ల ఆమోదం, నిధుల విడుదల, తదితర అంశాలను ఉన్నతాధికారులు పవర్ పాయి ంట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ నేపథ్య ంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడికి వైద్య చికిత్స అందించడం అత్యంత కీలకమని తెలిపారు. గోల్డెన్ అవర్‌లో తగిన చికిత్స అందించడం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రమాద బాధితులను చికిత్స ఖర్చుల గురించి ఆలోచించకుండా సమీపంలోని ప్రభుత్వ (లేదా) పథకం పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు.పీఎం రాహత్ పథకం కింద అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులకు ఒక్కొక్కరికి రూ.1.50 లక్షల వరకు చికిత్స ఖర్చును నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో ఈ పథకం కింద చికిత్స పొందుతున్న ప్రమాద బాధితుల సంఖ్య తక్కువగా ఉందని, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పథకం ప్రయోజనాలు అర్హులైన వారందరికీ అందేలా చూడా లని ఆదేశించారు.పీఎం రాహత్ పథకాన్ని సమర్థ వంతంగా అమలు చేయడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఏటా సుమారు రూ.100 కోట్ల వరకు ఆరోగ్యశ్రీ నిధులను ఆదా చేసే అవకాశం ఉందని తెలిపారు. ప్రమాద బాధితులకు మొదట పీఎం రాహత్ పథకం కింద నిర్దేశిత పరిమితి వరకు చికిత్స అందించాలని, ఆ పరిమితి దాటిన తర్వాత కూడా వైద్యపరంగా అవసరమైతే నిబంధనల ప్రకారం ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించి బాధితుల ప్రాణాలను కాపాడాలని సూచించారు.పీఎం రాహత్ పథకాన్ని అమలు చేసేందుకు జిల్లాల్లోని అన్ని ఆసుపత్రులు సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసుకునేలా చర్యలు తీసుక వాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులన్నీ పథకం అమలుకు అవసర మైన నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. నమోదైన ఆసుపత్రుల్లో ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అర్హులైన బాధితులకు పథకం ప్రయో జనాలు అందకుండా ఉండే పరిస్థితులు తలెత్తకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ, పథకం పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రులు రోడ్డు ప్రమాద కేసులను నేషనల్ హెల్త్ అథారిటీకి చెందిన టీఎంఎస్ 2.0 పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఈ-డీఏఆర్ (eDAR) పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు అవసరమైన ధ్రువీకరణలు, ఆమోదాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రమాదం జరిగిన 24 గంటల్లోపు నమోదైన కేసులకు సంబంధించి ఆసుపత్రుల నుంచి వచ్చే ధ్రువీకరణ అభ్యర్థనలను పోలీసు అధికారులు వెంటనే పరిశీలించి ఈ-డీఏఆర్ పోర్టల్‌లో ఆమోదించాలని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ప్రమాద కేసుల వివరాల నమోదు, ధ్రువీకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సూచిం చారు. ప్రమాద వివరాల నమోదు (లేదా) పోలీసు ధ్రువీకరణలో జాప్యం కారణంగా బాధితులకు చికిత్స అందడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని తెలిపారు. ఆసుపత్రులు సమర్పించిన చికిత్స క్లెయిమ్ లను సంబంధిత పోర్టల్‌లో పరిశీలించి ఆమోదించిన అనంతరం, పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పిఎఫ్ ఎంఎస్) ద్వారా ఆసుపత్రులకు నిధులు విడుదల చేసే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. పథకం అమలులో ఎదురయ్యే సమస్య లను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ నియమించిన ఫిర్యాదుల పరిష్కార అధికారి ద్వారా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ప్రతి జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాం తాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలని, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాల్లో ప్రమాదాల వివరాలు, బాధితులకు అందుతున్న వైద్య సేవలు, పెండింగ్ కేసులు, క్లెయిమ్‌ల ఆమోదం, ఆసుపత్రులకు నిధుల చెల్లింపులపై సమీక్షించాలని సూచించారు. జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసీ) జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారిని జిల్లా రోడ్డు భద్రతా కమిటీలో క్రియాశీల సభ్యుడిగా చేర్చి, ఈ-డీఏఆర్, పీఎం రాహత్ పోర్టల్ల నిర్వహణకు అవసరమైన సాంకేతిక సహకారం పొందాలని తెలిపారు. ఆరోగ్య, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, బాధిత లకు చికిత్స పూర్తికాకముందే పథకానికి సంబం ధించిన ప్రక్రియల కారణంగా ఆసుపత్రుల నుంచి డిశ్చార్జి చేసే పరిస్థితి రాకుండా చూడాలని స్పష్టం చేశారు. పథకంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నెక్ట్‌జెన్ ఎం-పరివాహన్ మొబైల్ యాప్ వినియోగాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ యాప్ ద్వారా రోడ్డు ప్రమాదాల సమాచారం అందించడం, క్లెయిమ్‌ల స్థితిని తెలుసుకోవడంపై ప్రజలకు అవగా హన కల్పించాలని సూచించారు. అనంతరం సంబం ధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ పీఎం రాహత్ పథకం కింద జిల్లాలోని అన్ని ఆసుపత్రులు సంబంధిత పోర్టల్ నమోదు అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సాత్విక్,డీఎంహెచ్ఓ మనోహర్, ట్రాఫిక్ డియస్ పి ప్రభాకర్ రెడ్డి,జిల్లా రవాణా అధికారి నరేష్, తదితరులు పాల్గొన్నారు.